కథ

# స్వయంకృతం

భారవి

రాత్రి పది కావొస్తుంది!

గాలీవాన తీవ్రమయ్యింది - ఈదురుగాలి చప్పుడు రాక్షసి ఊపిరి చప్పుడులా ఉంది!

గాలీవాన కారణంగా కరెంటు వచ్చే పోయేదిగా ఉంది!

'సునీత' - కొవ్వొత్తి వెలిగించి, గాలి తగలని చోట ఒక మూలగా టేబిల్‌పై పెట్టింది. అయినా ఆ గాలి ఉధృతికి కొవ్వొత్తి అల్లల్లాడుతూనే ఉంది!

ప్రక్కనున్న వంటగదిలో - సునీతకు దూరపు బంధువూ, వరుసకు మేనత్త అయిన శేషమ్మ, చాపపై రగ్గు, కప్పుకొని గాఢ నిద్రపోతూ ఉంది.

ఎక్కడో పిడుగు పడినచప్పుడు.


ఈ రోజు ఎందుకో సునీతకు చాలా అలసటగా ఉంది!

ఇప్పటిలో ఈ కరెంటు వచ్చేటట్లు లేదు. ఇక రాదేమో కూడా!

ఇంకా చాలాపరీక్ష పేపర్లు దిద్దవలసి ఉంది. ప్రైవేటు స్కూల్లో టీచరు ఉద్యోగం.

అదనపు క్లాసులూ, ట్యూషన్ క్లాసులూ అంటూ అదనపు పని భారం.

ఇప్పుడు ఈ పరీక్ష పేపర్లు దిద్దడం.



ఈ రాత్రికే ఇవన్నీ పూర్తి చేయాలి.

ఆ కొవ్వొత్తి వెలుగులో, పెన్ను ఆయుధంగా పేపర్లతో తలపడుతూ ఉంది!

కొవ్వొత్తి వెలుగు సహకరించడం లేదు.

విసుగుగా పెన్ను టేబిల్‌పై పడవేసింది.

ఇక ఈ రాత్రికి కరెంటు రాదు.

అలసటగా ప్రక్కనున్న మంచం పైకి వాలింది. ఆలోచనలు కదిపిన తేనెతుట్టెలా మారాయి! నిద్ర రావడం లేదు! దీర్ఘమైన నిట్టూర్పు విడిచింది.

వాతావరణం చాలా చలిగా ఉంది. భుజాల వరకూ దుప్పటి కప్పుకొంది.

గోడకు తగిలించి ఉన్న కాలెండర్ సైజు ఫొటో ఒకటి గాలికి అటూ ఇటూ ఊగుతూ ఉంది!

డిగ్రీ పూర్తి అయిన తరువాత అమ్మా, నాన్నలతో కలిసి తీయించుకున్న ఫొటో అది. ఆ ఫొటోలో ఎంత బ్యూటీగా ఉంది తను. ఎంత ఠీవిగా ఉంది! కాలేజీ రోజుల్లో తనను పొగరుబోతూ అహంకారీ అనే వారు ఫ్రెండ్స్. నిజమే. తాను అన్నదే వేదం - గీసిందే గీత అన్నట్లుగా ప్రవర్తించేది!

మాటపడేది కాదు.

అవే తన జీవితాన్ని ఇలా నాశనం చేసాయేమో!

ఈనాటి ఈ పరిస్థితికీ అమ్మా, నాన్న, సుబ్రమణ్యం మామయ్యలే చాలావరకూ కారణం....

సుబ్రమణ్యం - సుబ్రమణ్యం - దుర్మార్గుడు!

అసలు ఆ సుబ్రమణ్యం అనే వ్యక్తే లేకుండా ఉండి ఉంటే – ఉన్నా అతను తనకు మేనమామ కాకుండా ఉండి ఉంటే – ఉన్నా అతనితో చనువూ, అతనిపై ఆశ పెంచుకోకుండా ఉండి ఉంటే ఎంతో బాగుండేది.

అతనికిచ్చే పెళ్ళి చేయాలనుకుంది అమ్మ! స్వంత తమ్ముడు కదా అని!

కానీ కథ మారింది.

తండ్రి అంగీకరించకపోవడం – అతనితోగాకుండా తనకు 'సురేష్'తో వివాహం అవడం జరిగిపోయాయి.

అయితే తనకు వేరే వ్యక్తితో వివాహం అయిన తరువాత కూడా ఆ సుబ్రమణ్యం – మేనమామననే చనువుతో, కేవలం బంధువుగా తరచూ తన ఇంటికి వచ్చి పోతూ ఉండటం – అదే – అదే – తన సంసార జీవితాన్ని భగ్నం చేసాయి.


అనుమానాలను రేపింది. అగాధాన్ని సృష్టించింది.

ప్రేమగా చూసుకొనే తన భర్త సురేష్ నుండి విడాకులు తీసుకునేలా చేసింది.

అప్పటి ఆ తొందరపాటు నిర్ణయం వల్ల భర్తకు దూరమై, ఇప్పుడు ఇలా ఒంటరి జీవితాన్ని ఏమీలేని జీవితాన్ని కొనసాగిస్తూ ఉంది.

కళ్ళ నుండి కన్నీటి చుక్కలు జాలువారాయి.

అంతలో – ఎవరో తలుపు కొట్టిన చప్పుడు.



వర్షం చప్పుడులో మొదట వినబడకపోయినా – పదేపదే బయట తలుపుపై కొడుతుండటంతో, కప్పుకొన్న దుప్పటిని తొలగించుకొని లేచి నిలబడింది. పమిట సవరించుకొంది.

పరీక్షగా విన్నది. అది తన ఇంటి తలుపే! సందేహం లేదు.

'ఇంతవానలో – ఈ వేళలో ఎవరబ్బా' – అనుకుంటూ గడియతీసి తలుపు కాస్త తెరిచి పట్టుకొని–

''ఎవరూ'' అని అరిచినట్టుగానే అడిగింది.

బయట కటిక చీకటి – గాఢాంధకారం!

ఒక్కసారిగా వానజల్లు లోపలకు కొట్టడం, సునీత మొఖం, చీర చెంగూ తడిసి పోవడం, హఠాత్తుగా జరిగిపోయాయి.

హఠాత్తుగా మెరుపు మెరిసింది.

చీకటిలో ఒక వ్యక్తి! తడిసిపోతూ, చలిగాలికి చిన్నగా వణుకుతూ ఉన్నాడు. భుజానికి ఒక బేగు వ్రేలాడుతూ ఉంది.

''వానలో తడుస్తూ ఉన్నాను. ఆరోగ్యం బాగోలేదు. తీవ్రమైన జ్వరం. దయచేసి లోపలికి రానిస్తే...''

సునీత తలుపు తెరిచి, తలుపుకు చాటుగా ఒక ప్రక్కగా నిలబడింది. తలుపు తెరిచిన వారు ఆడా – మగా గుర్తించలేకుండా ఉన్నాడు.

మొదట సునీత సందేహించింది. మగ దిక్కంటూ లేని ఇల్లు.

తనూ మేనత్తా తప్ప ఈ ఇంట ఎవరూ లేరు. ఎదురుగా అపరిచితుడు! ఎవరో, ఎలాంటి వాడో!

హోరున పడుతూన్న వానజల్లు అతనినీ – పాక్షికంగా ఆమెనూ తడిపి వేస్తూనే ఉంది.

అతను ఇక నిలుచుండలేను అన్నట్లుగా వణుకుతూ ప్రక్కగోడకు ఆనుకొని నిలబడ్డాడు.

''ఏమిటీ సంఘటన! ఇప్పుడేమి చేయాలి!? – ఈ

పరిస్థితిలో అతనికి సహాయం చేయడమా - నిర్దాక్షిణ్యంగా పొమ్మని చెప్పడమా'' ఎటూ తేల్చుకోలేకుండా ఉంది!

మొండి ధైర్యం తెచ్చుకుంది. తలుపు మరికొంత తెరిచి-

''లోపలకు రండి'' అని వెనకకు జరిగింది.

తలుపు తెరిచింది ఒక స్త్రీ అని గుర్తించాడతను.

తలుపు దగ్గరే తడిసిన బట్టలతో భుజాన బేగుతో వణుకుతూ నిలబడే ఉన్నాడు - లోపలకు రావడానికి సంశయిస్తున్నాడు.

''సారీ మేడమ్...! ఈ ఇంటిలో మీ వారూ, ఇంకా ఎవరైనా'' సునీత నుండి సమాధానం లేదు.

''అలా అయితే. ఇక్కడ ఉండటం మంచిది కాదు. మీకు అనవసరంగా శ్రమ ఇచ్చిన వాడనవుతాను'' తడిసిపోతూనే ఉన్నాడు!

''ఫరవాలేదు. నిరభ్యంతరంగా ఉండవచ్చు. ఇక్కడ నాతో బాటు నాకు తోడుగా నా మేనత్త కూడా ఉంది. పిలుస్తాను. లోపలికి వచ్చి విశ్రాంతి తీసుకోండి''.

అటువంటి స్థితిలో అతనికి సహాయం చేయడం తన ధర్మం అనుకొంది! ఆమె స్వరం - ఆ గొంతూ ఎప్పుడో, ఎక్కడో విన్నట్లూ - చిరపరిచయమైనట్లూ అనిపించాయి అతనికి!

లోపలకు రెండు అడుగులు వేసాడు.

లోపలకు అతను వచ్చిన తరువాత, తలుపు దగ్గరగా వేసి గడియ పెట్టింది.

సునీత -

తలుపు దగ్గరగా వేస్తున్న సందర్భంలో అతని చేయి సునీత చేయిని తాకింది.

ఒక్కసారిగా నిప్పుని తాకినట్లుగా అనిపించింది ఆమెకు!

జ్వరం కాబోలు అతని శరీరం కాలిపోతూ ఉంది!!

మూలన వెలుగుతూన్న కొవ్వొత్తి తన శక్తి వంచన లేకుండా కొద్దికొద్దిగా ఆ గదికి వెలుగును అందిస్తూనే ఉంది.

లోపలికి వచ్చి నిలుచున్న అతను, మొహమాటం పడుతున్నట్లుగా...

''మాది హైదరాబాద్! నా పేరు సురేష్! నేను ఎ.జి.ఎం. ఆఫీసులో అకౌంటు అసిస్టెంటుని''.

వింటూన్న సునీత గుండె ఝల్లుమంది!

చీకటి మాటున నిలబడి ఉన్న ఆమె, అతనిని తేరిపార జూసింది.

బయటపడుతూన్న పిడుగుల్లో ఒకటి తన నెత్తి మీద పడిందా అన్నట్లు అదిరి పోయింది! కలా! నిజమా! ఆశ్చర్యం! ఈతను అతడేనా!

గుండె వేగం హెచ్చింది - కనుకొనుకుల్లో నీరు చివ్వున చిమ్మింది.

నోట మాట రావడం లేదు.

ఆ భావావేశం అతను గుర్తించకుండా, చీర చెంగును పూర్తిగా మొఖం చుట్టూ కప్పుకొంది!

బయట తుఫాను, గాలితో కూడిన వాన వేగం ఇంకా పెరిగింది.

ఎక్కడో చెట్టు కూలిన శబ్దం!

ఒక మెరుపు మెరిసి - అంతలోనే చీకటిని మళ్ళా పరిచింది.

అతను చెప్పుకుపోతున్నాడు -

''అత్యవసరంగా నేను ఆఫీసు పనిమీద విజయవాడ వెళ్ళవలసి ఉంది. రైల్వే రిజర్వేషన్ దొరకలేదు. బస్సుపై బయలుదేరాను. అప్పటికే నాకు జ్వరం కొద్దిగా ఉంది. అయినా తప్పని ప్రయాణం! ఆడిట్ రిపోర్టు కోసం విజయవాడ వెళ్ళాలి - బస్సు బయలుదేరే సమయానికే వర్షం ప్రారంభమయ్యింది. ఆ వర్షమే క్రమంగా తుఫానుగా మారింది! ఈ తుఫాన్ లోనే బస్‌డ్రైవర్ సాహసించి ఎలా గోలా, ఈ 'నందిగామ' వరకూ తీసుకొని వచ్చాడు. కానీ ఇక్కడ ఊరి చివర కాజ్‌వే పైనుండి వరదనీరు ఉధృతంగా రోడ్డుపై నుండి మొలలోతున ప్రవహిస్తు ఉంది! బస్సు ముందుకు పోయే అవకాశం లేదు! ఈ వరద తగ్గితేనే గాని బస్సు వెళ్ళదని చెప్పేసారు!!''

తలపైనుండి మొఖం మీదకు జారుతున్న నీటి బిందువులను ఒక చేత్తో తుడుచుకుంటూ.

''రాత్రి సమయం..! నా ఒంటి జ్వరం తీవ్రత కూడా పెరిగింది! చాలా నీరసం - కదలలేని స్థితి! చేసేది లేక నాతోటి ప్రయాణికులందరూ దిగి, గొణుక్కుంటూనే, ఎటెటో వెళ్ళిపోయారు. ఎటుచూసినా వరద నీరు! బస్సులోకి కూడా వరద నీరు వచ్చేసింది! ఇక ఆ బస్సును నమ్ముకుంటే లాభం లేదనుకొని, దిగిపోయి, నెమ్మదిగా నడుచుకుంటూ ఇటు వైపు వచ్చాను! ఇదిగో ఇలా రోడ్డు ప్రక్కనే ఉన్న మీ ఇంటి తలుపు తట్టాను. ఇదీ విషయం! - మీకు అభ్యంతరం లేకపోతేనే - వర్షం తగ్గగానే వెళ్ళిపోతాను!''

పరిశీలనగా క్రీ నీడలో నిలబడిన ఆమెను చూసాడు! చీరచెంగు ముసుగులో నున్న సునీతను గుర్తించలేక పోయాడు!

సునీత ఒక ప్రక్కగా ఉన్న బీరువాను తెరిచి - ఒక టవల్‌ను తీసి అతనికి అందిస్తూ-

''మా యింట మగవాళ్ళెవరూ లేరు. ఈ టవల్‌తో తుడుచుకోండి. మీ తడిసిన బట్టలు ఆ ప్రక్క బాత్‌రూమ్‌లో మార్చుకోవచ్చు'' అంది ప్రక్కనున్న చిన్నపాటి బాత్‌రూమ్‌ను చూపిస్తూ-

మసక వెలుతురులో బాత్‌రూమ్‌ను పరిశీలనగా చూసాడు! తడిసి నీరోడుతున్న అతని బేగ్‌ను ఒక మూలగా ఉంచి, టవల్‌ను అందుకున్నాడు.

బేగు తెరిచి, అడుగున ఇంకా తడవకుండా పొడిగా ఉన్న జత బట్టలను పైకి తీసాడు. వాటిని తీసుకొని, ఆమె చూపించిన బాత్‌రూమ్ వైపు తడుము కుంటూనే నెమ్మదిగా వెళ్ళాడు. తలుపుదగ్గరగా వేసుకొని లోపల బట్టలు మార్చుకోవడం మొదలు పెట్టాడు.

సునీత వేరొక కొవ్వొత్తిని వెలిగించుకొని వంటగదిలోకి వెళ్ళింది. మేనత్త శేషమ్మ ముసుగుతన్ని నిద్రపోతూనే ఉంది.

ఆమె పగలంతా ఇంటిపనీ, వంటపనీ మొత్తం చేస్తుంది. అంతేగాకుండా నందిగామ ఊరి చివర నున్న నాయుడుగారి కోళ్ళ ఫారంలో పని చేస్తూ, సునీతకు చేదోడు వాదోడుగా ఉంటూ ఉంది.

నాలుగు సంవత్సరాల క్రిందట - సునీత భర్తకు విడాకులిచ్చి విడిపోయిన తరువాత - ఆమె తల్లీతండ్రీ ఒక్కగానొక్క కూతురి జీవితం ఇలా విషాద మయం అయ్యిందేమిటా అనే బెంగతోనే, మానసిక వ్యాధితో ఆరోగ్యం చెడి, ఒక సంవత్సరం వ్యవధిలో ఒకరి తరువాత ఒకరుగా మరణించారు. సునీత ఒంటరి దయ్యింది! అప్పులే తప్ప ఆస్తి ఏమీ మిగలలేదు.

ఆ పరిస్థితుల్లోనే తనకు పెద్ద దిక్కుగా ఉంటుందని, మేనత్త అయిన ఈ శేషమ్మను చేరదీసింది.

చచ్చేవరకూ బ్రతకాలి కదా! తప్పదు. గనుక తరువాత జీవితాన్ని బంధువులకు దూరంగా - ఎవరికీ తెలియకుండా - అజ్ఞాతంలో ఎక్కడో ఒక దగ్గర గడిపి వేయాలని నిర్ణయించుకొంది సునీత! -

నందిగామ అనే ఊరిలో ఒక స్కూల్లో టీచరు పోస్టు ఖాళీగా ఉందని న్యూస్ పేపర్లో చదివి, అప్లయి చేసి, ఎవరికీ చెప్పకుండా జాయిన్ అయిపోయింది.

విజయవాడ వదిలి నందిగామ చేరుకుంది. శేషమ్మతో సహా ఈ ఊరు వచ్చేసింది.

నాలుగు సంవత్సరాలు భారంగా గడిచిపోయాయి.

ఇప్పుడు ఈ స్థితిలో ఉంది.

బయట వర్షం - గాలిహోరు శబ్దంతో బాటు గోదురు కప్పల బెకబెకలు పైశాచిక లోకపు వింత సంగీతంలా వినిపిస్తున్నాయి.!!

లైటర్‌తో గ్యాస్‌స్టవ్ వెలిగించింది. హార్లిక్స్ కలపడానికై వేడి నీళ్ళ కోసం గిన్నెపెట్టి నీళ్ళు పోసి స్టవ్ మీద పెట్టింది.

నీళ్ళు మరుగుతున్నాయి. తన ఆలోచనలూ మరుగుతున్నాయి.

ఆరు సంవత్సరాల క్రిందటి సంగతి-!

మొదట్లో తనకు స్వయాన మామయ్య అయిన 'సుబ్రమణ్యాం'కు ఇచ్చి పెళ్ళి చేయాలనుకుంది అమ్మ. అతను విజయవాడలోనే ఒక మెడికల్ రిప్రెజెంటేటివ్‌గా జాబ్ చేసేవాడు. అమ్మకు స్వయాన తమ్ముడు - మంచి అందగాడు కూడా!



డిగ్రీ ఫైనల్ పరీక్షలు పూర్తిఅయిన తరువాత సుబ్రమణ్యంకు ఇచ్చి పెళ్ళి చేసేయలని అమ్మ ఆశ!–

ఆ ఆశతోటే అటు భర్తకు తెలియ నీయకుండా, ఇద్దరినీ చనువుగా తిరగనిచ్చింది. సినిమాలకు షికారులకూ కలిసి వెళ్ళినా అడ్డుచెప్పేది కాదు. పైగా ప్రోత్సహించేది కూడా! కాబోయే భార్యాభర్తలే కదా అని సరిపెట్టుకునేది. ఒకరు ఒక్కగానొక్క గారాల కూతురు అయితే – మరొకరు ముద్దుల తమ్ముడు మరి!

సుబ్రమణ్యంతో చనువుగా ఉంటూ ఉండటం – కొద్ది రోజుల్లోనే కనిపెట్టాడు తండ్రి!

అతనితో చనువుగా ఉండటం అస్సలు ఇష్టం ఉండేది కాదు. కూతురికి పెళ్ళి చేస్తే బయట వేరే సంబంధమే చేయాలని అతని ఉద్దేశ్యం.

తండ్రి దృష్టిలో సుబ్రమణ్యం – ఒక పనికిమాలిన వాడూ, జులాయీ! అతను చేస్తున్నది గవర్నమెంటు ఉద్యోగం కాదనీ – అన్ని చెడు అలవాట్లు ఉన్నాయనీ – అతనికి పిల్లనిస్తే సుఖపడబోదని, అతని అభిప్రాయం! ఆ ఉద్దేశ్యం తోటే దూరపు సంబంధాలూ – మారేజీ బ్యూరో ద్వారా తగిన సంబంధానికై – మంచి అనుకూలమైన వరునికోసం తీవ్రంగా ప్రయత్నించాడు. ఆ ప్రయత్నంలో హైదరాబాద్ ఆడిట్ జనరల్ ఆఫీసులో పనిచేస్తున్న 'సురేష్' బాగా నచ్చేయడం! చేస్తే అతనితోనే వివాహం చేయాలని నిర్ణయం చేసుకోవడం – వెంటనే ముహూర్తాలు పెట్టి వివాహం చేసేయడం – తండ్రి చకచకా పూర్తి చేసాడు!!

అసలే ఆయన చండశాసనుడు, అహంకారి! పట్టు దలకు పోయే మనిషి. తను అనుకున్నదే జరిగి తీరాలన్న మనస్తత్వం!

సునీతకు ఇష్టం లేకపోయినా తండ్రి కోరికను కాదనలేక పోయింది!

ఎదురు చెప్పలేక పోయింది! బలవంతం మీద సరే అనక తప్పలేదు.

అలా సురేష్‌తో వివాహం జరిగింది!

చాలామంది ఆడపిల్లలు – మనసులో ఎవరో ఉన్నా చెప్పుకోలేక, ఎదురించే ధైర్యం లేక, తలవంచి, రాజీపడిపోయి సరే అనేస్తారు!

ఆ పరిస్థితే సునీతకు కూడా కలిగింది.

వివాహం అయిన కొద్ది రోజుల్లేనే గ్రహించింది. మావయ్య సుబ్రమణ్యం కంటే ఈ సురేష్ ఎన్నో విషయాలలో మెరుగని! అదృష్టవంతురాలు! సురేష్‌కు ఏ చెడు అలవాట్లు లేవు. దురుసుగా, కోపంగా ప్రవర్తించిన సందర్భాలు, వాదనకు దిగడం – శాసించడం, ఇలాంటివి ఆయనతో గడిపిన ఆ ఒక్క సంవత్సర కాలంలో ఎప్పుడూ జరగలేదు. ప్రతి విషయంలోనూ సామరస్యంగా ఉంటూ, తనను చిన్న పాపాయిలా చూసుకున్నారు. అవసరాలు తీర్చారు! అది చాలదూ ఏ ఇల్లాలికైనా!!

అది గతం...

స్టవ్ మీద పొంగి మరుగుతూన్న వేడి నీటి చుక్క చేతి మీద పడి గత జ్ఞాపకానికీ, ఆలోచనలకూ స్వస్తి పలికించింది.

పాలు లేవు. ఆ వేడి నీటిలోనే హార్లిక్స్ వేసింది.

హార్లిక్స్ కలుపుతూండగా గిన్నెల శబ్దానికి నిద్రబోతూన్న మేనత్త శేషమ్మ లేచి కూర్చుంది.

''ఎవరూ – సునీతా – ఏమిటమ్మా, ఏం చేస్తున్నావు?!''

ఏమి చెప్పాలో, ఎలా చెప్పాలో – విషయం ఎలా వివరించాలో తోచలేదు సునీతకు.

వేడి నీటిలో హార్లిక్స్‌ను చెంచాతో బాగా కలియబెడుతూ–

''ఆయన వచ్చారు'' అని మాత్రం అంది.

''ఆయన అంటే'' – కొంతసేపు ఆలోచించి, అర్థమైన దానిలా

''సురేషా'' అని అడిగింది!

అవునన్నట్లు తలూపింది సునీత. కళ్ళల్లో నీరు చిమ్ముతుండగా చీరచెంగుతో కళ్ళు ఒత్తుకుంది.

శేషమ్మకు ఆశ్చర్యం వేసింది. ఈ అర్ధరాత్రి సమయంలో హఠాత్తుగా ఎప్పుడో నాలుగు సంవత్సరాల క్రితం కోర్టుద్వారా విడాకులు తీసుకొని వది లేసిన 'సురేష్' – ఇలా హఠాత్తుగా రావడమేమిటి!

నిజమా, కలా అనుకొంది.!

చాపపై నుండి లేచి నిలబడి, చీర సవరించుకొని, ఎదుట గదిలోనికి వెళ్ళింది. అప్పటికే సురేష్ బాత్‌రూమ్‌లో బట్టలు మార్చుకొని, బయటకు వచ్చి టవల్‌తో తల తుడుచుకుంటున్నాడు.!

పరిశీలనగా చూసింది శేషమ్మ!! – అవును సురేష్!!

సురేష్‌కూ సునీతకూ పెళ్లైన కొత్తలో చుట్టపు చూపుగా హైదరాబాదు వెళ్ళి ఒక నెలరోజులు వారితో, వారి ఇంటిలోనే గడిపింది. అప్పుడు వాళ్ళు నాలుగు పోర్షనులు ఉన్న ఒక పెద్ద ఇంటిలో, ఒక పోర్షనులో అద్దెకు ఉండే వారు.

సురేష్ చాలా మంచివ్యక్తి! బాగా చనువుగా ఉండే వాడు. పిన్నిగారూ పిన్నిగారూ అంటూ గౌరవించే వాడు. ఇద్దరూ సీతారాముల్లా అన్యోన్యంగానే ఉండే వారు. అటువంటి దంపతులు ఎందుకు విడాకులు తీసుకొని విడిపోవలసి వచ్చింది.

ఆ విషయాన్నే శేషమ్మ – తనను చేరదీసి, తనకు తోడుగా ఉండమని సునీత కోరిన సందర్భంలోనే అడిగింది – విషయమంతా వివరంగా చెప్పమని అడిగింది. ఒక పెద్దదానిగా...

''నీకీ పరిస్థితి ఎందుకు కలిగిందని''–!

శేషమ్మ అడిగిన ప్రశ్నకు సునీత – చెప్పలేక చెప్పలేక అంతా వివరంగా ఇలా చెప్పింది అప్పుడు––

''అందుకు ప్రధానకారణం నా అహంకారం! మరొక కారణం మావయ్య సుబ్రమణ్యం!''

''మాకు పెళ్ళయిన తరువాత కూడా సుబ్రమణ్యం బంధుత్వం వంకతో తరచూ హైదరాబాదు మా ఇంటికి వస్తూ పోతూ ఉండేవాడు. అతను ఎంత స్వంత మామయ్య అయినా, నాకు వేరే వ్యక్తితో వివాహం అయిన తరువాత కూడా తరచూ అలా రావడం – ఎందుకో నాకు నచ్చేది కాదు!

పైగా 'నిన్ను చూడాలనిపించింది. అందుకే వచ్చా!' అని చాటుగా గుసగుసలాడే వాడు.

చాలాకోపం వచ్చేది! మొహమాటం. గతంలో చెట్టాపట్టాలేసుకొని అతనితో సినిమాలకీ, షికార్లకీ తిరిగిన దానిని కదా! ఏం చేయను తేలుకుట్టిన దొంగలా – ఏమీ అనలేక ఊరుకునేదానిని–

తెలివిగా నా భర్త సురేష్‌ని మంచి మిత్రునిగా మార్చేసుకున్నాడు!

ఒక్కోసారి ఒకరోజంతా మా ఇంటనే ఉండిపోతూ ఉండే వాడు!

ఒకసారి ఏమయ్యిందంటే–

హైదరాబాదులో ఏదో ఫార్మాస్యూటికల్ కంపెనీలో అతనికి నాలుగు రోజులు పని పడింది. హైదరాబాదులోనే ఉండవలసి వచ్చింది. నాలుగురోజులు గాకుండా వారం రోజులు మా ఇంటిలోనే ఉండిపోయాడు!

అదే నా సంసారంలో చిచ్చు పెట్టింది!

అలా మూడోవ్యక్తి రావడం – పోవడం, ప్రక్క ఇళ్ళవారు గమనిస్తున్నారని అనుమానంగా చూస్తున్నారని – చెవులు కొరుక్కుంటున్నారనీ నాకు మొదట్లో తెలీలేదు!

ముఖ్యంగా మా ఇంటి ఓనరు 'ఆండాళమ్మ' అనుమానంగా మమ్మల్నే గమనిస్తూ ఉండేది! కదలికలను కనిపెట్టేది! ఆవిడ పరిశోధనలో ఆమె అనుకున్న దేమిటంటే–

వచ్చిపోయే వ్యక్తి సుబ్రమణ్యం అనీ – అతను సునీతకు మేనమామ అనీ – మొదట్లో అతనినే వివాహం చేసుకోబోయి, తండ్రి ఒత్తిడివలన తరువాత సురేష్‌ని పెళ్ళి చేసుకోవలసి వచ్చిందని – ప్రేమ చావక ఇంకా ఇద్దరూ ఈ విధానంలో భర్త కనుగప్పి కలుసుకుంటున్నారని అనుమానంతో అభిప్రాయపడింది! ఒకరోజు ఆమె సురేష్‌ని ఇంటి బయటకు పిలిచి – ఇది గౌరవప్రదమైన కుటుంబాలు నివసించే ప్రాంతమని – మీరూ అలా ఉంటేనే మంచిదని – చిన్నగా హెచ్చరిస్తూ, సుబ్రమణ్యం గురించి ఏమేమో

## నన్ను నమ్మండి....



''నన్ను నమ్మండి. నా పెళ్ళికి ఇంకా టైముంది. నా పెళ్ళి విషయం నేనే స్వయంగా అందరికీ చెప్తాను. దయచేసి ఈ విషయంలో ఊహాగానాలు ఇంతటితో ఆపేయండి'' అంటూ భావన అందరికీ చేతులెత్తి నమస్కరించి మరీ చెబుతోంది. భావన పెళ్ళి చేసుకోబోతోందనీ, త్వరలోనే వెండితెరకు దూరమై ఇల్లాలి పాత్రకు దగ్గర కాబోతోందని....ఇలా రకరకాల పుకార్లు వెలువడిన నేపథ్యంలో ఆమె పై విధంగా స్పందించింది. ''ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకునే ఆలోచన నాకు లేదు. నా ఆశయాలు, నా అభిరుచుల గురించి మా పేరెంట్స్‌కి బాగా తెలుసు. అందుకే వారు పెళ్ళి విషయంలో నా మీద ఎలాంటి ఒత్తిడి చేయరు'' అంటూ సుదీర్ఘ వివరణ ఇచ్చింది.

లేనిపోనివి కొన్ని కల్పించి, అతికించి మరీ చెప్పింది! అలా చెబుతుండటం లోపలి నుండి నేనూ కొద్ది కొద్దిగా విన్నాను. కానీ ఆండాళమ్మ నోటికి భయపడి, అప్పుడే ఆమెను నిలదీయలేకపోయాను''.

''మీ మావయ్య వెళ్ళిపోతానంటే – మరో మూడు రోజులు ఉండమని ఎందుకు ఆపావు?'' సుబ్రమణ్యం వెళ్ళిపోయిన తరువాత సూటిగా ప్రశ్నించాడు సురేష్!

అనుమానంతో కూడిన ఆ సూటిప్రశ్నకు ఒళ్ళు మండిపోయింది నాకు. అంతటితో ఆగక ''ఏ విషయమైనా నలుగురూ చెడుగా అనుకునేటట్లు నలుగురికీ తెలిసే టట్లు ప్రవర్తించకు–''

ఆ మాటతో నాలో సహజంగా ఉన్న కోపం, ఆవేశం బుసలు కొట్టాయి!

అహంకారం పడగ విప్పింది.

''ఇంకెవరికీ తెలిసేటట్లు ప్రవర్తించకు అని అంటున్నారు – అంటే ఎవరికీ తెలియకపోతే నేనేమి చేసినా సరిపెట్టుకుంటారా? – నేను అలాంటి దానినని ఎలా అనుకున్నారు''

''నేనేమిటో మీకు బాగాతెలుసు. ఇన్నాళ్ళూ అన్యోన్యంగా ఉండి, ఈనాడు నన్ను సందేహిస్తున్నారు. అనుమానిస్తున్నారు'' – అప్పుడు మొదటిసారిగా అసహ్యం కలిగింది సురేష్‌మీద! అసహనంగా ఏమేమో అన్నాను! తిట్టాను! సురేష్‌కు కూడా కోపం అవధులు దాటింది. అనకూడని మాటలెన్నో అన్నారు–

వెంటనే సూటుకేసు సర్దుకొని పుట్టింటికి వచ్చేసా!

అమ్మ తిట్టింది. తిరిగి పంపడానికి ప్రయత్నించింది!

కానీ నాన్న ''అంత మాత్రానికే అనుమానిస్తాడా నిన్ను. నీ కిష్టం లేకపోతే వెళ్ళకు! అతనే కాళ్ళబేరానికి వస్తాడు'' అని సమర్థించాడు!

కొద్దిరోజులు తరువాత సురేష్ రోజూ ఫోన్‌లు చేస్తూ ఉండే వారు. ప్రతీ ఫోను కట్ చేసేస్తుండే దానిని. మాట్లాడేదానిని కాదు.

అంతే కొన్నినెలల తరువాత లాయరు నోటీసు ఇప్పించాను.

విడాకులు తీసుకొన్నా – చట్ట సమ్మతంగా మేమిద్దరం విడిపోవడం జరిగింది!

ఇదీ జరిగింది–''...

ఈ జరిగిన కథనంతా సునీత వివరంగా శేషమ్మకు నాలుగు సంవత్సరాల క్రితమే చెప్పింది! ఇప్పుడు అదంతా మరొక్కసారి గుర్తుకు తెచ్చుకుంది శేషమ్మ.

మరలా ఇన్ని సంవత్సరాలకు – ఇదిగో ఇప్పుడు – ఇలా ప్రత్యక్షమయ్యాడు సురేష్!

శేషమ్మ సంభ్రమాశ్చర్యాలతో సురేష్‌నే చూస్తూ ఉంది.

సునీత హార్లిక్స్‌గ్లాసు, ప్లేటులో బిస్కట్స్, ఒక పారాసిటమాల్ టాబ్లెట్ ఇవన్నీ ఒక ట్రేలో సర్దుకొని, వాటితో గదిలోకి ప్రవేశించింది.

మరో చేతిలో కొవ్వొత్తి కరుగుతూ – వెలుగుతూ ఉంది.

టేబిల్‌పైన ఉన్న పరీక్ష పేపర్లు గాలికి రెపరెపలాడుతున్నాయి!

సురేష్ చేతిలో ఉన్న టవల్‌ను కుర్చీ అంచుపై ఆరేటట్లుగా వేసాడు.

ఒకచేత్తో చెదిరిన జుట్టు సవరించుకున్నాడు.

వాచీ చూసాడు. పదకొండు కావొస్తుంది.

సునీత ఎడమ చేతిలోని కొవ్వొత్తిని ప్రక్కనున్న కిటికీలో గాలి తగలని చోట అతనికి దగ్గరగా ఉంచుతూ – హార్లిక్స్, బిస్కట్స్ ఉన్న ట్రేని స్టూలుపై పెట్టింది.

''తీసుకోండి'' అంది తలవంచుకుని నెమ్మదిగా!

''ఇవి తీసుకొని – ఈ టాబ్లెట్ వేసుకోండి''–!

ఒక్కసారిగా ఆమె వైపు తిరిగి, ఆమె మొఖంలోకి చూసాడు!

'ఈమె – ఈమె – తన సునీత! – నా సునీత!!'

''సునీతా'' – ప్రేమతో కూడిన, ఆర్ద్రత నిండిన పిలుపు. గొంతు జీరవోయింది!

ప్రక్కనున్న కుర్చీలో కూలబడ్డాడు.

కానీ మగవానికి సహజ సిద్ధమయిన పౌరుషం – అతనిలో బుసకొట్టింది!

రెండు అరచేతులూ నలుపుకుంటున్నాడు.

శేషమ్మ అవాక్కయి అలాచూస్తూనే ఉంది!

సునీత తల ఎత్తి సురేష్ కళ్ళలోకి సూటిగా చూసింది!

అక్కడ మూడో వ్యక్తి అయిన శేషమ్మ లేకపోతే, అతని గుండెలపై వాలి భోరున ఏడవాలనిపించింది–

ఎన్నో చెప్పాలి. – ఏవేవో మాట్లాడాలి – క్షమాపణ అడగాలి!

ఒక అడుగు ముందుకు వేసింది సునీత–

ఈదురుగాలికి కాబోలు, వంటగదిలోని కిటికీ రెక్కలు టపటపా కొట్టుకుంటున్నాయి.

ఒక్క ఉదుటున లేచి నిలుచున్నాడు సురేష్! గుండె దిటవుచేసుకొని గుమ్మం వద్దకు చకచకా నడిచాడు!

అంతేవేగంగా సునీత అతనికి అడ్డుగా వెళ్ళి నిలబడి – చేతులు జోడిస్తూ – ''నన్ను అనవసరంగా మీరు ఆనాడు అనుమానించారు. అనుకోని విధంగా ప్రవర్తించారు! అహంకారంతో, పట్టుదలతో మీకు విడా కులిచ్చాను. అది తప్పే! ఎంతో పశ్చాత్తాప పడుతున్నాను. ఇప్పుడు మీపై ప్రేమకారినే కాని అహంకారిని కాను. మీ సునీతను! క్షమించండి!'' అనగలిగింది.

ఆకాశంపై మెరుపు మెరిసింది. సునీత కళ్ళల్లోకి సూటిగా చూసాడు. ''నేను నిన్ను ఎంతగా ప్రేమించానో నీకు తెలుసు. నీవు నిష్కళంకవని నాకూ తెలుసు. నాతో బాటు చుట్టూ వున్న నలుగురూ – అలాగే అనుకోవాలని నా తహతహ!

'నలుగురూ చెడుగా అనుకునేటట్లు ప్రవర్తించకు' అని మాత్రమే నేను ఆనాడు నిన్ను అన్నాను! అంతే! నువ్వు నన్ను అనరాని మాటలతో రెచ్చగొట్టావు. నేనూ ఏమేమో అనేసాను. అలా అన్నందుకు తరువాత చాలా బాధ పడ్డాను! అందుకు నీకు సారీ కూడా చెబుదామనుకున్నాను. అందుకు కూడా నీవు అవకాశం ఇవ్వ కుండా చకచకా వెళ్ళిపోయావు! నన్ను ఏకాకిని చేసి పోయావు. తరువాత ఎన్ని సార్లు ఫోన్ చేసినా నీ నుండి సమాధానం లేదు! చెన్నైలో ఉన్న నా అమ్మ నాన్నలకు మన విషయం తెలిసింది. బాధపడ్డారు. తరువాత నెల రోజుల్లో విడాకులు కోరుతూ నీ నుండి నోటీసు రావడం – కోర్టులో ఇరువురమూ అంగీకరించి విడాకులు తీసుకోవడం జరిగిపోయాయి! రోజులు నెలలూ గడుస్తున్నాయి. అనారోగ్యవంతురాలైన అమ్మ – ఒక్కగానొక్క కొడుకు సంసారం ఇలా అయ్యిందేమిటా అని ఒకటే ఏడుపు! ఏడవక ఏం చేస్తుంది?! చివరకు ఆమె తృప్తి కోసం ఆమె కుదిర్చిన పిల్లను వివాహం చేసుకున్నాను!

ఇప్పుడు నీకు నేను పరాయివాడిని!!''

బయట ఎక్కడో పిడుగుపడింది! అది తన నెత్తి మీద పడినా బాగుండును– అనుకుంది సునీత – నోట మాట రావడం లేదు! కన్నీటితో బుగ్గలు తడిసి పోతున్నాయి–

''ఇప్పుడు నాకు ఇద్దరు పిల్లలు. నా భార్య 'కమల' అమాయకురాలు. తెల్ల కాగితం వంటి మనస్తత్వం ఆమెది. పేదింటిపిల్ల. చదువు అంతగా లేకపోయినా చాలా తెలివైనది. నేనే ఆమెకు సర్వస్వం! నేనంటే అమిత ప్రేమ! ఎంతంటే. నేను ఏదైనా ఊరు వెళితే, ఉపవాసం ఉంటూ గుమ్మం దగ్గరే కూర్చొని, నా రాక కోసం ఎదురు చూసేటంత! నిజంగా దేవత! ఇప్పుడు తిరిగి నేను నీకు దగ్గరై ఆమెను మోసగించలేను! అక్రమంగా మన సంబంధం మళ్ళా పునరుద్ధరించుకుంటే, నేను ఆమెను మోసగించినట్లవుతుంది! అటువంటి ఆమెను మోసగిస్తే ఆ భగవంతుడు కూడా నన్ను క్షమించడు!

యాధృచ్ఛికంగా మళ్ళా కలుసుకున్నాం! ఇది ఒక కల అనుకో!!''

గుమ్మం ప్రక్కనే ఉన్న తన బేగ్‌ను చేతిలోకి తీసుకున్నాడు – బయట వర్షం ఇంకా హోరున పడుతూనే ఉంది. ఒక్క ఉదుటన తలుపు తెరుచుకొని – వడివడిగా నడచుకుంటూ, తడుస్తూనే చీకటిలోకి సాగిపోయాడు!!

బయట తుఫాను తగ్గే సూచనలు లేవు!

ఇప్పుడు సునీత గుండెలో తుఫాను మొదలయ్యింది!!

❋

రచయిత సెల్ నెం: 9951901766

